రిపోర్టర్లు కావలెను
ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
APTEL/2001/5268


# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 326 | హైదరాబాద్ | మంగళవారం 5 నవంబర్ 2024 | పేజీలు : 6 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# సమాజానికి సేవ చేస్తే హీరోలవుతాం

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

సమాజానికి సేవ చేస్తే ప్రజల దృష్టిలో హీరోలవుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. విద్యార్థులకు చదువు, సామాజిక స్పృహ రెండూ ముఖ్యమేనని ఆయన దిశా నిర్దేశం చేశారు. అందువల్ల పాఠశాలల్లో విద్యతోపాటు పిల్లలకు సామాజిక అవగాహన కల్పించేందుకు వీలుగా బృంద చర్చలు (గ్రూప్ డిస్కషన్స్) నిర్వహించాలంటూ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచిన నేపథ్యంలో పలు సంక్షేమ హాస్టళ్లకు చెందిన విద్యార్థులు సోమవారం ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నేతృత్వంలో వారు సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల తన నివాసంలో సీఎం వారితో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ చదువుకున్న వారు ప్రయోజకులవుతారని తెలిపారు. అలా ఉన్నత చదువులు చదివి, తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు సీఎం పిలుపునిచ్చారు. గత పదేండ్లలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైన నేపథ్యంలో, తమ ప్రభుత్వం ఆ రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు నిర్ణయించామని గుర్తు చేశారు. స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయటం ద్వారా యువతకు నైపుణ్య శిక్షణనిస్తామని వివరించారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీలు)గా మారుస్తున్నాని తెలిపారు. త్వరలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో స్కూళ్లు, కాలేజీల్లో డ్రాపవుట్స్‌ను తగ్గించేందుకు అందరూ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బడి బయట ఉన్న పిల్లలను స్కూళ్లలో చేర్పించేందుకు చొరవ చూపించాలని యువతను కోరారు. ఇది వారిపై ఉన్న అతి పెద్ద బాధ్యతని నొక్కి చెప్పారు. గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాల బారిన పడొద్దని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న క్రమంలో పోటీ పరీక్షలకు సిద్ధం కావాలంటూ నిరుద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేతప్ప రాజకీయ పార్టీల రెచ్చగొట్టుడు ప్రకటనలు చూసి మోసపోవద్దని హితవు పలికారు. తమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలంటూ ఈ సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రిని కోరగా స్థల సేకరణ అనంతరం సొంత భవనాలను నిర్మిస్తామంటూ ఆయన హామీనిచ్చారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం దివాలా

**రేవంత్‌కు దమ్ముంటే రుణమాఫీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జికి నివేదిక ఇవ్వాలి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీస్తున్నదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ పార్టీ వ్యవహారం 'ప్రచారం ఫుల్.. పనులు నిల్' అన్న చందంగా తయారైందని విమర్శించారు. సోమవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు హామీని కూడా సరిగా అమలుచేయలేదని పేర్కొన్నారు. జెన్‌కో,

- మిగతా 2వ పేజీలో

## నేను హోంమంత్రిని అయితే పరిస్థితులు వేరేలా ఉంటాయి..

**పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు**



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచార ఘటనలపై హోంమంత్రిగా వంగలపూడి అనిత బాధ్యత వహించాలని అన్నారు. నేను హోంమంత్రి అయితే పరిస్థితులు వేరేలా ఉంటాయని హెచ్చరించారు.

- మిగతా 2వ పేజీలో

## ప్రధాని మా ఇంటికి రావటం తప్పేమీ కాదు



## లోయలో పడ్డ బస్సు.. 36 మంది దుర్మరణం 24 మందికి గాయాలు

- 2లో



## మార్చిలోగా సర్పంచుల బకాయిలు చెల్లిస్తాం : మంత్రి పొన్నం



కారణం అయినవారే మద్దతుగా ధర్నాలు చేస్తున్నారు అని అన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. సర్పంచుల బకాయిలకు మా ప్రభుత్వం గ్యారెంటీ. మీరు పొలిటికల్ పార్టీల ట్రాప్ లో పడకండి. రాష్ట్రంలో సర్పంచులు ఆందోళన చెందాల్సిన అవసరమూ లేదు. సర్పంచులకు మా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది అని ఆయన భరోసా ఇచ్చారు. ఇక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికి తెలుసు. కాబట్టి ఓపిక పట్టండి. మార్చి నెలాఖరు లోగా బకాయిలు చెల్లిస్తాం. కేంద్ర ప్రభుత్వం పది ఏండ్ల నుండి చేసింది ఏంటో కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పాలి. అమర వీరుల స్థూపం దగ్గర చర్చకు రావాలి. వరద నష్టం నివేదిక కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్ కు ఇచ్చాం. పది వేల కోట్ల నష్టానికి 400 వందల కోట్లు ఇచ్చారు. ఇక మూసీ పరివాహక ప్రాంతాలను బీఆర్ఎస్ రెచ్చగొట్టే కార్యక్రమం ముగిశాక న్యాయం చేయడానికి మేము వెళతాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**కొత్త పార్టీలు పెట్టేవారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు..**

- 3లో

## నాడు గింజ గింజకు కేసీఆర్ హామీ.. నేడు గడియ గడియ గండమే : కేటీఆర్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి సర్కారు నిర్లక్ష్యం చేస్తుందని ఆయన మండిపడ్డారు. అకాల వర్షాలకు రైతన్నల రెక్కల కష్టం నీళ్లల్లో తడిసి ముద్దయిందని.. రైతులు ధర్నాలు చేస్తున్నారన్నారు. మిల్లర్లు షరతులు విధిస్తున్నారన్నారు. పెళ్లిళ్లలో సీఎం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు బిజీగా ఉన్నారన్నారని విమర్శించారు. తెలంగాణ రైతన్న నడ్డివిరిచి గాల్లో మోసకారి కాంగ్రెస్ విహరిస్తుందిన మండిపడ్డారు. దసరా, దీపావళి పోయిందని.. కార్తీకమాసం వచ్చినా కొనుగోళ్లు కానరావడం లేదన్నారు. నాడు గింజగింజకు కేసీఆర్ హామీ ఇచ్చారని.. నేడు గడియగడియ గండమేనన్నారు. మిల్లర్లతో చర్చలు లేవని.. రైతుకు భరోసా కరువైందన్నారు. అన్నదాతను గాలికి వదిలిన గాలి మోటార్ సర్కార్ అంటూ విమర్శించారు. ధాన్యం కొంటే రూ.500 బోనస్ అన్నారని.. అసలు కొనకుంటే అంతా భోగస్ అన్నారు. ధాన్యం కొనుగోళ్లపై సమీక్షలు, సమావేశాలు లేవన్నారు. ధాన్యంపై కప్పేందుకు కవర్లు లేవన్నారు. రుణమాఫీ జరుగడం లేదన్నారు. రైతుబంధు, రైతుబీమా లేదన్నారు. %-% చివరకు పంట కొనుగోళ్లు లేవన్నారు. లేవు లేవు లేవు అసలేమీ లేవు ఈ అసమర్థపు సన్నాసి పాలనలో ఏమి లేవంటూ కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరగాలి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా చూడాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అందుకనుగుణంగా చర్యలు చేపట్టాలం టూ ఉన్నతాధి కారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లపై సోమవారం ఆయన అధికారులతో సమీక్ష జరిపారు. కొనుగోళ్ల కు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు ఒక్కో ఉమ్మడి జిల్లాకు ఒక్కో ఐఏఎస్‌ను ప్రత్యేకాధికారిగా నియమించా రు. ఈ మేరకు ముఖ్య మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆయా ప్రత్యేకాధికారు లు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను సైతం సమర్థవంతం గా అమలు చేయించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల ప్రక్రియ పూర్త య్యేంతవరకూ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని వారికి సూచించారు. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే అక్కడికక్కడే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేకాధికారులుగా ఆదిలా బాద్‌కు కృష్ణ ఆదిత్య ,ఉమ్మడి కరీంనగర్‌కు ఆర్‌వీ కర్ణన్ , నిజామా బాద్‌కు డాక్టర్ ఏ.శరత్ ,మెదక్‌కు దాసరి హరిచందన, వరంగల్‌కు టి.వినయ కృష్ణారెడ్డి , ఖమ్మంకు కె.సురేంద్ర మోహన్ , నల్లగొండకు అనితా రామచంద్రన్ , మహబూబ్‌నగర్‌కు రవి , రంగారెడ్డికి డి.దివ్యలను నియమించారు.



## ఒక్కరోజే రూ.1300 తగ్గిన బంగారం.. అదే బాటలో వెండి ధర.. కారణమిదే..!

గతవారం ధగధగ మెరిసిన బంగారం, వెండి ధరలు సోమవారం భారీగా తగ్గుముఖం పట్టాయి. దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1300 తగ్గి రూ.81,000లకు పడిపోయింది. స్టాకిస్టులు, రిటైల్ వ్యాపారుల నుంచి భారీ అమ్మకాలు జరగడం వల్లే బంగారం ధరలు తగ్గాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ పేర్కొంది. గురువారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.82,400 పలికితే, శుక్రవారం బెంగళూరులో రూ.83,050లతో జీవిత కాల గరిష్ట రికార్డు నెలకొల్పింది. అలాగే కిలో వెండి ధర రూ.4,600 క్షీణించి 94,900 వద్ద స్థిర పడింది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ డెలివరీ బంగారం కాంట్రాక్ట్ తులం ధర రూ.329 పడిపోయి 78,538లకు చేరుకున్నది. కిలో వెండి డిసెంబర్ డెలివరీ ధర రూ.412 పతనమై రూ.95,071 వద్ద స్థిర పడింది. మరో రెండు రోజుల్లో అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడడంతోపాటు మరో దఫా వడ్డీరేట్ల తగ్గింపు విషయమై యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయం వెల్లడించనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్ల సెంటిమెంట్స్‌లో మిశ్రమ ధోరణి నెలకొంది. ఎంసీఎక్స్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.78,000-79,000 మధ్య స్థిర పడుతుందని బులియన్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఒడిదొడుకులకు గురి అవుతున్నాయి. కామెక్స్ గోల్డ్‌లో ఔన్స్ బంగారానికి 2730 డాలర్లతో ముగిసింది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 3.6 డాలర్లు పుంజుకుని 2752.80 డాలర్ల వద్ద స్థిర పడింది. మరోవైపు కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్ మార్కెట్లో ఔన్స్ వెండి ధర 32.94 డాలర్లకు చేరుకున్నది.



## ప్రధాని మా ఇంటికి రావటం తప్పేమీ కాదు

గణపతి పూజ సందర్భంగా ప్రధాని మోదీ తన ఇంటికి రావటంలో తప్పేమీ లేదని భారత ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ అన్నారు. ప్రధాని మోదీని తన ఇంటికి ఆహ్వానించటంపై విమర్శలు చేస్తున్నవాళ్లను ఉద్దేశించి సీజేఐ మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రెండు వ్యవస్థల బలోపేతం కోసం జరిగే చర్చల్ని గౌరవించాలని, అధికార విభజన ఉన్నంత మాత్రాన కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థకు చెందిన ఇద్దరు కలుసుకోకూడదని ఏమీ లేదని సీజేఐ అభిప్రాయపడ్డారు. ఇలాంటి అంశాల్లో రాజకీయ పరిణతి చూపాల్సిన అవసరముందన్నారు. 'గణపతి పూజ కోసం మా ఇంటికి ప్రధాని వచ్చారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ మధ్య తరుచూ సమావేశాలు జరుగుతుంటాయి. గణతంత్ర దినోత్సవం వేళ రాష్ట్రపతి భవన్‌లో కలుసుకుంటాం. ఇదీ అలాంటిదే. మం త్రులు, ప్రధానితో జరిగే సమావేశాల్లో కేసుల ప్రస్తావన రాదు' అని అన్నారు.



## కూలిన మిగ్-29..పైలట్ సురక్షితం

భారత వాయుసేనకు చెందిన మిగ్-29 ఫైటర్‌జెట్ సోమవారం ఆగ్రా సమీపంలో కూలిపోయింది. సాధారణ శిక్షణలో భాగంగా పంజాబ్‌లోని అదంపూర్ నుంచి యూపీలోని ఆగ్రాకు ప్రయాణిస్తున్న ఈ యుద్ధవిమానం సాంకేతిక సమస్య కారణంగా కూలిపోయిందని అధికారులు తెలిపారు. పైలట్ సురక్షితంగా బయటపడ్డారని చెప్పారు. ఘటనపై విచారణకు ఆదేశించినట్టు వెల్లడించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగలేదన్నారు.



## రైల్వే 'సూపర్ యాప్'.. ఇకపై అన్ని సేవలు ఒకే చోట

ప్రయాణికులకు సంబంధించి అన్ని రకాల సేవలను ఒకే గొడుకు కిందకు తెస్తూ భారతీయ రైల్వే ఒక మొబైల్ అప్లికేషన్‌ను ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి తీసుకురానుంది. ఈ 'సూపర్ యాప్'లో రైలు టికెట్లు, ప్లాట్‌ఫామ్ పాసులు బుక్ చేసుకోవడంతో పాటు రైళ్ల షెడ్యూళ్లు తదితర అంశాలు చూసుకోవచ్చు. ఆహారాన్ని కూడా ఆర్డర్ చేయొచ్చు. సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్(సీఆర్ఐఎస్) ఈ యాప్‌ను అభివృద్ధి చేసింది. ఇదే ఈ యాప్‌ను నిర్వహిస్తుంది.

# నేను హోంమంత్రిని అయితే పరిస్థితులు వేరేలా ఉంటాయి..

(మొదటి పేజీ తరువాయి)

పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్.. కాకినాడ జిల్లా గొల్లప్రోలు జడ్పీ హైస్కూలులో సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తమపై విమర్శలు చేసే వారిని ఇలాగే వదిలేస్తే హోం మంత్రిగా బాధ్యతలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న నేరాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని చంపేస్తానని బెదిరించిన వ్యక్తిని ఎందుకు వదిలేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. ఇళ్లలోకి వెళ్లి మహిళలపై అత్యాచారం చేస్తుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. గత ఐదేళ్లలో ప్రభుత్వం పనిచేయలేదు కాబట్టే ఆ పరిణామాలు ఇప్పుడు చూస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్లలో 30 వేల మంది ఆడపిల్లలు అదృశ్యమైతే అప్పటి ముఖ్యమంత్రి మాట్లాడలేదని అన్నారు. అప్పులెలా వారసత్వంగా వచ్చాయో.. గత ప్రభుత్వాల తప్పిదాలు అలానే వచ్చాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చేసిన నేరాలు కూడా ఇప్పుడు వారసత్వంగా వచ్చాయని చెప్పారు. గత ప్రభుత్వం అలసత్వం కూడా ఇప్పుడు వారసత్వంగా వచ్చిందని వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలను బలంగా అమలు చేయాలని పదే పదే చెప్పా.. కానీ శాంతిభద్రతల పరిరక్షణ అనేది అధికారులకు అలవాటు తప్పిందని అన్నారు. గత ప్రభుత్వంలో పోలీసు అధికారులు నియంత్రణ లేకుండా వ్యవహరించారని.. ఇవాళ ధర్మబద్ధంగా చేయండని ప్రాధేయపడుతున్నా మీనమేషాలు లెక్కపెడుతున్నారని తెలిపారు. పోలీసు అధికారులు దేనికి మీనమేషాలు లెక్కబెడుతున్నారో అర్థం కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు.



క్రిమినల్‌కు కులం, మతం ఉండవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ విషయం పోలీసు అధికారులకు ఎన్ని సార్లు చెప్పాలని ప్రశ్నించారు. ఒకర్ని అరెస్టు చేయాలంటే కులం సమస్య వస్తుందట అని వ్యాఖ్యానించారు. మూడేళ్ల ఆడబిడ్డను అత్యాచారం చేసి చంపేస్తే కులాన్ని వెనకేసుకొస్తారా అని ప్రశ్నించారు. పోలీసు అధికారులు చదువుకుంది ఐపీఎస్ కాదా? ఇండియన్ పీనల్ కోడ్ మీకు ఏం చెబుతోంది. భారతీయ శిక్షాస్మృతి మీకు ఏం చెబుతోంది అని మండిపడ్డారు. క్రిమినల్స్‌ను వెనకేసుకురావాలని శిక్షాస్మృతి చెబుతుందా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెగేదాకా లాగకండి అని హితవు పలికారు. ఈ ప్రభుత్వానికి సహనం ఎంత ఉందో తెగింపు కూడా అంతే ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. అధికారంలో ఉన్నాం కాబట్టి సంయమనం పాటిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆవేదనను ఇలా డీజీపీ, ఇంటెలిజెన్స్ అధికారుల దృష్టికి తీసుకొస్తున్నానని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కీలకమైందని ఎస్పీలు, కలెక్టర్లకు కూడా చెబుతున్నానని.. ఉన్నతాధికారులు పదే పదే మాతో చెప్పించుకోవద్దని సూచించారు. తప్పులు చేసిన వారిని నా బంధువు.. నా రక్తమని ఎవరైనా చెబితే మడతపెట్టి కొట్టండని స్పష్టం చేశారు. నేను ఎవరినీ వెనుకేసుకు రావట్లేదని స్పష్టం చేశారు. హోంమంత్రి అనితకు కూడా చెబుతున్నా.. మంత్రిగా మీరు బాధ్యత వహించండని సూచించారు. నేను హోం శాఖ తీసుకుంటే పరిస్థితులు వేరుగా ఉంటాయని హెచ్చరించారు. మమ్మల్ని విమర్శించే నాయకులందరూ.. ఇలాగా ఏమీ చేయకుండా నిశ్చలంగా ఉండాలని సూచించారు. లేదంటే తాను హోంమంత్రిగా బాధ్యతలు తీసుకోవాల్సి వస్తుంది.. గుర్తుపెట్టుకోండి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంత మాత్రం ధైర్యం లేనప్పుడు పోలీసులు, రాజకీయ నాయకులు, ఎమ్మెల్యే ఉండటం దేనికి అని ప్రశ్నించారు. నాయకులు ఉన్నది ఓట్లు అడగడానికేనా? బాధ్యత నిర్వర్తించడానికి కాదా అని నిలదీశారు. నేను అడగలేక కాదు.. హోం శాఖ తీసుకోలేక కాదు అని అన్నారు. హోం శాఖ తీసుకుంటే పరిస్థితులు చాలా వేరుగా ఉంటాయని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ చేసినట్లు క్రిమినల్స్‌కు చేయాలని పవన్ కల్యాణ్ అన్నారు. డీజీపీ గారు.. మేం బయటకు వస్తే ప్రజలు మమ్మల్ని తిడుతున్నారని అన్నారు. ఆడబిడ్డల మాన ప్రాణ సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలిచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా పోలీసు శాఖ ఉండకూడదని చెప్పామని పేర్కొన్నారు. ఏదైనా మాట్లాడితే భావ ప్రకటన స్వేచ్ఛ అంటే అప్పుడున్న అధికారులే కదా ఇప్పుడు ఉన్నదని ప్రశ్నించారు.

# సీఎం కప్ లో యోగాను చేర్చండి

### స్పోర్ట్స్ అథారిటీకి నందనం కృపాకర్ విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబర్ 4:-** తెలంగాణ వ్యాప్తంగా త్వరలో నిర్వహించబోతున్న సీఎం కప్ క్రీడా పోటీలలో, యోగాను కూడా చేర్చాలని యోగాసన భారత్ జాతీయ సంయుక్త కార్యదర్శి నందనం కృపాకర్ స్పోర్ట్స్ అథారిటీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ కు ఒక వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వానికి నందనం కృపాకర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల ప్రక్రియను నిరంతరం కొనసాగించాలని, సమాజ, సామాజిక అభివృద్ధికి అవి బాటలు వేస్తాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యోగాకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, సీఎం కప్



లో భాగంగా నిర్వహిస్తున్న పోటీలలో యోగాను చేర్చాలని వారు కోరారు. వినతి పత్రం అందించిన వారిలో యోగ అసోసియేషన్ ప్రతినిధులు రామిరెడ్డి, సూర్య ప్రకాష్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## లోయలో పడ్డ బస్సు.. 36 మంది దుర్మరణం

### 24 మందికి గాయాలు



ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లాలో బస్సు అదుపుతప్పి లోయలో పడటంతో 36 మంది మృతి చెందారు. 24 మంది గాయపడ్డారు. నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. దీపావళి తర్వాత స్వస్థలం నుంచి పని ప్రదేశానికి కార్మికులు తిరిగొస్తుండగా ఈ విషాదం చోటు చేసుకుంది. 43 సీట్ల సామర్థ్యం కలిగిన బస్సులో ప్రమాద సమయంలో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. గర్వాల్ మోటాల్ ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని ప్రైవేట్ బస్ పౌరీ నుంచి రామ్ నగర్‌కు తిరిగొస్తుండగా ఉదయం 8 గంటలకు మర్చులా ప్రాంతంలో 200 మీటర్ల లోతైన లోయలో పడిపోయిందని జిల్లా మెజిస్ట్రేట్ అలోక్ కుమార్ పాండే తెలిపారు. పరిమితికి మించి ప్రయాణికులు ప్రయాణిస్తుండటం వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చని భావిస్తున్నారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు, ఉత్తరాఖండ్ ప్రభుత్వం రూ.4 లక్షలుబీ గాయపడిన వారికి కేంద్రం రూ.50 వేలు, రాష్ట్ర సర్కారు రూ.1 లక్ష పరిహారం ప్రకటించాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రం దివాలా

(మొదటి పేజీ తరువాయి)

ట్రాన్స్‌కోలకు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్తు ఉత్పత్తి ఇబ్బందికరంగా మారిందని, యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల పేరుతో అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వారిపై లాఠీలతో దాడి చేయిస్తున్నారని మండిపడ్డారు. 17 పంటలకు మద్దతు ధరతోపాటు బోనస్ ఇస్తామని చెప్పి కేవలం సన్న వడ్లకు మాత్రమే అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నదని విమర్శించారు. 38.63 లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉండగా, 22 లక్షల మందికే చేశారని, అయినా రాహుల్‌గాంధీ మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించారు. రేవంత్‌కు దమ్ముంటే రుణమాఫీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జికి నివేదిక సమర్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలతో రైతు భరోసా కల్పిస్తామని చెప్పి అమలుచేయలేదని మండిపడ్డారు.

# ఇప్పటికైనా హోంమంత్రిని మార్చేయండి.. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలతో వైసీపీ మహిళా నాయకుల డిమాండ్

ఏపీలో మహిళలపై పెరుగుతున్న అఘాయిత్యాలపై హోం మంత్రిగా వంగలపూడి అనిత బాధ్యత తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా పెను దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో హోంమంత్రిగా అనిత విఫలమయ్యారని వైసీపీ మహిళా నేతలు ఆరోపిస్తున్నారు. వెంటనే ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. హోంమంత్రిగా వంగలపూడి అనిత విఫలమయ్యారని కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణే స్వయంగా చెప్పారని మాజీ మంత్రి రోజా సెల్వమణి అన్నారు. తాము కూడా అనిత తీరును మొదట్నుంచి ఎండగడుతూనే ఉన్నామని తెలిపారు. ఇప్పటికైనా అత్యాచార నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలపై పెరుగుతున్న నేరాలకు నైతిక బాధ్యత వహించి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనితతో పాటు చంద్రబాబు సైతం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అన్నారు. చంద్రబాబు కేబినెట్ మొత్తం విఫలమైందని వైసీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కల్యాణి అన్నారు. శాంతి భద్రతల వైఫల్యానికి హోం మంత్రి అనితనే కారణమని వైసీపీ మొదట్నుంచే చెబుతోందని అన్నారు.





మహిళల మీద జరుగుతున్న అఘాయిత్యాలపై హోంమంత్రి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏపీలో మహిళలు ఎవరూ ప్రశాంతంగా నిద్రపోవడం లేదని.. హోంమంత్రి అనిత మాత్రం ప్రశాంతంగా నిద్రపోతున్నారని విమర్శించారు. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌ను తిట్టడానికే అనితకు హోంమంత్రి పదవి ఇచ్చినట్టు ఉందని ఎద్దేవా చేశారు. హోంమంత్రి అనితను చూసి ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. కేబినెట్ పూర్తిగా విఫలమైందని.. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ చంద్రబాబు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు..? ఢిల్లీ సర్కారును ప్రశ్నించిన 'సుప్రీం'..!

ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడంపై ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, కళ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్‌ని దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో గ్రాప్ పాలసీని అమలులోకి తీసుకువచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. ఇందులో బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా



నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం పెరిగిపోవడంతో మార్నింగ్ వాక్ చేయడం మానేస్తున్నట్లు సీజేఐ చంద్రచూడ్ గురువారం వ్యాఖ్యానించారు. శ్వాసకోశ వ్యాధులను నివారించడానికి ఇంట్లోనే ఉండటమే మంచిదని, ఉదయాన్నే బయటకు వెళ్లకుండా ఉండాలని డాక్టర్ సలహా ఇచ్చారన్న ఆయన.. వాయుకాలుష్యం పెరుగుతుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ ఆర్జేడీలు గిరిజన వ్యతిరేకులు.. జార్ఖండ్ ఎన్నికల సభలో ప్రధాని మోదీ నిప్పులు..!

కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలపై ప్రధాని నరేంద్రమోదీ నిప్పులు చెరిగారు. ఏనాడూ గిరిజనులను గౌరవించలేదని ఆరోపించారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల గౌరవం, హుందాతనానికి నిలువెత్తు సాక్షి జార?ండ్, భారత స్వాతంత్ర్యం, సంస్కృతి, వారసత్వాన్ని కాపాడటంలో గిరిజనుల ధైర్య సాహసాలే కీలక పాత్ర పోషించాయన్నారు గిరిజనులకు ఆర్జేడీ (రాష్ట్రీయ జనతాదళ్), కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద శత్రువులు. జార?ండ్ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన ఆ పార్టీలకు జేఎంఎం (జార?ండ్ ముక్తి మోర్చా) మద్దతు పలుకుతుంది' అని మోదీ ఆరోపించారు. 'గిరిజనులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాల్చి చంపింది. నిరంకుశ ఇంగ్లిష్ పాలకులకు కొల్హాన్ విసిరిన సవాల్‌కు చరిత్రే సాక్షి. ఈనాడు నిరంకుశ జేఎంఎం-కాంగ్రెస్- ఆర్జేడీ కూటమి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు కొల్హాన్ మరోసారి సిద్ధమైంది' అని వ్యాఖ్యానించారు.

## మహారాష్ట్ర డీజీపీ రష్మీ శుక్లాపై కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు..



ఎన్నికలకు ముందు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకున్నది. డీజీపీ రష్మీ శుక్లాను కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. తక్షణం ఆదేశాలు అమలులోకి వస్తాయని కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. కాంగ్రెస్ సహా రాజకీయ పార్టీల ఫిర్యాదు మేరకు ఎన్నికల సంఘం ఫిర్యాదు చేసింది. రష్మీ శుక్లా స్థానంలో వివేక్ ఫన్సాల్కర్‌కు తాత్కాలిక డీజీపీగా బాధ్యతలు అప్పగించారు. రష్మీ శుక్లా స్థానంలో సీనియర్ ఐపీఎస్ అధికారికి డీజీపీగా బాధ్యతలు అప్పగించాలని ఎన్నికల సంఘం మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. డీజీపీ నియామకం కోసం మంగళవారం మధ్యాహ్నంలోగా ముగ్గురు ఐపీఎస్ అధికారులతో కూడిన జాబితాను పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఇటీవల జరిగిన సమీక్ష సమావేశంలో సీఈసీ రాజీవ్ కుమార్ అధికారులు నిష్పక్షపాతంగా ఉండడంతో పాటు విధులను నిర్వర్తించే సమయంలో పక్షపాతంగా కనిపించకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అక్టోబర్ 259న రాజీవ్ కుమార్ మహారాష్ట్రలో రాజకీయ ప్రేరేపిత నేరాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ రష్మీ శుక్లాను ఆదేశించారు. ఇటీవల ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య రాజకీయంగా సంచలనం సృష్టించింది. అక్టోబరు 12న బాంద్రా ఈస్ట్‌లో ముగ్గురు ముష్కరులు ఆయనను కాల్చి చంపిన విషయం తెలిసిందే.

## ఈసీ కీలక నిర్ణయం.. 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల తేదీల్లో మార్పు



ఎన్నికల సంఘం కీలక నిర్ణయం ప్రకటించింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఖాళీగా ఉన్న అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 13వ తేదీన పలు అసెంబ్లీ స్థానాలకు జరగాల్సిన ఉప ఎన్నికల తేదీల్లో కీలక మార్పు చేసింది. మొత్తం మూడు రాష్ట్రాల్లోని పలు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలను వారం రోజులపాటూ వాయిదా వేసింది. కేరళ, పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో 14 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఆరోజున పలు మతపరమైన కార్యక్రమాల కారణంగా బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, ఆర్జేడీ సహా పలు రాజకీయ పార్టీలు పోలింగ్‌ను వాయిదా వేయాలని ఈసీని కోరాయి. సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం ఉందని రాజకీయ పార్టీలు ఈసీ దృష్టికి తీసుకెళ్లాయి. వారి అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీ ప్రకటించింది. నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 20కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది. ప్రభావితమైన 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేరళలోని పాలక్కాడ్, పంజాబ్‌లోని డేరా బాబా నానక్, చబ్బేవాల్, గిద్దర్ బాహా, బర్నాల్, యూపీలోని ఖైర్, మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, కర్హాల్, సిషామౌ, ఫుల్‌పూర్, కతేహరి, మజావాన్ ఉన్నాయి. అయితే, ఆయా నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపులో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు.



## పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన గంటల వ్యవధిలోనే.. మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలగిన మనోజ్ జరాంగే..!

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేడి మొదలైంది. పలు పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ విషయమై మరాఠా రిజర్వేషన్ కోసం పోరాడుతున్న మనోజ్ జరాంగే పాటిల్ యూటర్న్ తీసుకున్నారు. 'మహా' ఎన్నికల నుంచి వైదొలిగారు. కాగా, నవంబర్ 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ అభ్యర్థులు పోటీ చేస్తారని మనోజ్ జరాంగే ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన పార్టీ తరఫున ఏడుగురు అభ్యర్థులను పోటీ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అదేవిధంగా మరో ఆరు నియోజకవర్గాల్లో అధికార పార్టీ కూటమి అభ్యర్థుల ఓటమే లక్ష్యంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. మరో 2 నియోజకవర్గాల్లో ఇతర పార్టీలకు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే యూటర్న్ తీసుకున్నారు. మహారాష్ట్ర ఎన్నికల నుంచి వైదొలిగారు. 'ఒకే కులం బలంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం అసాధ్యం. మనం రాజకీయాల్లోకి కొత్త. అభ్యర్థిని నిలబెట్టి ఓడిపోతే ఆ కులానికి అవమానం. అందుకే మరాఠా అభ్యర్థులందరినీ అభ్యర్థిస్తున్నాను.. తమ నామినేషన్లను ఉపసంహరించుకోండి' అని అన్నారు. మరాఠాలకు న్యాయం చేయని వారిపై మాత్రమే పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. కాగా, విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతంగా సాగిన విషయం తెలిసిందే. ఈ ఆందోళనలకు సామాజిక కార్యకర్త అయిన మనోజ్ జరాంగే నేతృత్వం వహించారు. గతేడాది నుంచి ఏకంగా ఆరుసార్లు నిరాహార దీక్షకు దిగారు. అప్పటి నుంచి ఆయన పేరు నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోంది. ఈ దీక్షతో దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనతో చర్చలు కూడా జరిపింది. జరాంగే ఉద్యమం కారణంగా ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 'మహాయతి' కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీంతో తాజా అసెంబ్లీ ఎన్నికల వేళ ఆయన మద్దతు కోసం వివిధ పార్టీలు క్యూ కట్టాయి. ఈ క్రమంలో ఆయన అనూహ్య నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇక 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీకి ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించనుండగా.. 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు.

## మత ప్రాతిపదికన కేరళ ఐఏఎస్ అధికారుల వాట్సాప్ గ్రూపులు

### ఫోన్‌ను హ్యాక్ చేసి, తనను అడ్మిన్‌గా చేర్చారని ఓ అధికారి ఫిర్యాదు

కేరళలోని ఐఏఎస్ అధికారులను మతపరంగా విభజించి, ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేశారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అయితే, రాష్ట్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ డైరెక్టర్ కే గోపాలకృష్ణన్ (ఐఏఎస్) ఇదే అంశంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఫోన్‌ను హ్యాక్ చేసి, తనను కొత్త వాట్సాప్ గ్రూపులకు అడ్మిన్‌గా చేర్చారని ఆరోపించారు. 'మల్లు హిందూ అధికారులు', 'మల్లు ముస్లిం అధికారులు', మరికొన్ని గ్రూపులను క్రియేట్ చేశారని చెప్పారు. అక్టోబరు 30న మల్లు హిందూ అధికారుల గ్రూపును క్రియేట్ చేసి, దానిలో హిందూ ఐఏఎస్ అధికారులను చేర్చారని, దీని ఔచిత్యంపై చాలా మంది అధికారులు ప్రశ్నించడంతో దీనిని కొద్ది గంటల్లోనే డిలీట్ చేశారని తెలుస్తున్నది.



## కెనడాలో ఖలిస్థానీల దుశ్చర్య బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయం వద్ద భక్తులపై దాడి

కెనడాలో ఖలిస్థాన్ వేర్పాటువాదుల చర్యలకు అడ్డూఅదుపు లేకుండా పోయింది. ఆదివారం ఒంటారియో రాష్ట్రం బ్రాంప్టన్‌లో ఖలిస్థాన్ వేర్పాటువాదులు ఓ హిందూ ఆలయంపై దాడికి తెగబడ్డారు. ఖలిస్థాన్ జెండాలు చేతబూని.. ఆలయం వద్ద జరుగుతున్న హిందువుల సభపైకి దూసుకెళ్లారు. అందర్నీ భయభ్రాంతులకు గురిచేస్తూ.. సభకు హాజరైన హిందూ భక్తులపై దాడి చేసి ఇష్టమొచ్చినట్టు కొట్టారు. మహిళలను, పిల్లలను సైతం వేర్పాటువాదులు వదల్లేదని 'హిందూ కెనడియన్ ఫౌండేషన్' పేర్కొన్నది. కెనడాలో ఖలిస్థాన్ మద్దతుదారులతోనే ఇదంతా జరుగుతున్నదని ఆరోపించింది. ఈ ఘటన కెనడాలో తీవ్ర కలకలం రేపింది. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సహా వివిధ రాజకీయ నాయకులు ఘటనను ఖండించారు. దాడికి పాల్పడ్డవారిని కఠినంగా శిక్షిస్తామని బ్రాంప్టన్ మేయర్ ప్యాట్రిక్ బ్రౌన్ ప్రకటించారు. భక్తులపై దాడికి తెగబడటాన్ని కెనడా విపక్ష నేత పియెర్రి పొలిల్రీ తీవ్రంగా ఖండించారు. హిందువులకు భద్రత కల్పించటంలో కెనడా ప్రభుత్వం విఫలమైందని టొరొంటో ఎంపీ కెవిన్ వోంగ్ అన్నారు. 'బ్రాంప్టన్ దాడి ఎంతమాత్రమూ ఆమోదనీయం కాదు. కెనడాలోని ప్రతి పౌరుడూ స్వేచ్ఛగా, సురక్షితంగా తన మత విశ్వాసాల్ని పాటించే హక్కు ఉంది' అని ప్రధా ని జస్టిన్ ట్రూడో 'ఎక్స్' వేదికగా స్పందించారు.

# కొత్త పార్టీలు పెట్టేవారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు..

## విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ మండిపాటు

తమిళ స్టార్ నటుడు విజయ్ దళపతి రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. తమిళగ వెట్రి కళగం పేరుతో పార్టీని ప్రకటించారు. గత నెల తొలిసారి భారీ బహిరంగ సభను కూడా నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆదివారం తమ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో 26 తీర్మానాలను ఆమోదించారు. ముఖ్యంగా 'వన్ నేషన్, వన్ ఎలక్షన్', నీట్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే సమయంలో తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై విజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. స్టాలిన్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. డీఎంకే ఎన్నికల మేనిఫెస్టో అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతో అబద్ధాలతో నిండిపోయిందని వ్యాఖ్యానించారు. అయితే, విజయ్ వ్యాఖ్యలపై సీఎం స్టాలిన్ తాజాగా స్పందించారు. ఎన్నికల హామీలను చాలా వరకూ నెరవేర్చినట్లు స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చలేదని కొందరు వాదిస్తున్నారు. మేము చేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చాం. మిగిలిని ఒకటి లేదా రెండు త్వరలోనే అమలు చేస్తాం' అని స్పష్టం చేశారు. ఇదే



సమయంలో విజయ్‌పై స్టాలిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'కొత్త పార్టీలను ప్రారంభించే వారంతా డీఎంకే పతనం గురించి మాట్లాడుతున్నారు. దాని గురించి మాకు ఆందోళన లేదు. విమర్శలను మేం పట్టించుకోం. వారిని మాధానాలిచ్చి మా సమాయన్ని వృథా చేసుకోవాలనుకోవడం లేదు. ప్రజల ప్రయోజనం కోసం పనిచేయడమే మా పని. నాలుగేళ్ల ప్రభుత్వ విజయాల గురించి ఆలోచించాలని వారికి నేను వినమ్రంగా చెప్పాలనుకుంటున్నాను' అని స్టాలిన్ పేర్కొన్నారు.




## రాజధానికి బయలుదేరిన మాజీ సర్పంచ్ అరెస్ట్

**కొప్పురపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తాజా మాజీ సర్పంచ్ ల పెండింగ్ బీల్లుల విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు హైదరాబాద్ కు బయలుదేరిన మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచ్ లను రేగుల పల్లె స్టేజ్ రాజీవ్ రహదారివద్ద అరెస్ట్ లు చేసిన బెజ్జంకి పోలీస్ లు తరలించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వముకు పలు సమస్యల దృష్టి తీసుకువెళ్లే తజా మాజీ సర్పంచ్ లకు రావాలీసిన పెండింగ్. బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల. చేయల్సి%శీ%ధి పోయి శాంతియుతగా చేస్తున్నా. సర్పంచ్ లను అక్రమ అరెస్ట్ లు చేయండము బాధకారము అడ్డుకోవ డం. ప్రభుత్వం. కక్ష సాది%శీ%పు చర్య మానుకొని పెండింగ్ బిల్లుల విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## ముల్కనూర్ బస్టాండ్‌లో అనారోగ్యంతో ఒకరి మృతి

**భీమదేవరపల్లి ( ప్రజా తూర్పు విలేఖరి ) నవంబర్ 4**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ లో సోమవారం సాయంత్రం ఇదే మండలంలోని గట్ల నర్సింగాపూర్ కు చెందిన కూన పోశాలు 40 అనారోగ్యంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గట్ల నర్సింగాపూర్ కు చెందిన పోశాలు గత కొంతకాలంగా ముల్కనూరు లోని కర్రల వ్యాపారం చేసుకునే వ్యక్తి వద్ద కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు ఈ క్రమంలో ముల్కనూర్ బస్టాండ్ లో అనారోగ్యంతో పడుకొని చనిపోయాడు మృతునికి భార్య రేణుక ఇద్దరు కుమార్తెలు షర్మిల, సునీత ఉన్నట్లు వారు తెలిపారు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థి

**ఎండపల్లి, నవంబర్ 04( ప్రజా తీర్పు ప్రతినిధి )**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కొమిరె కార్తీక్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ( ఎస్జీఎఫ్) అండర్ 17 అథ్లెటిక్స్ విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్లో నిర్వహించిన పోటీలో ప్రథమ స్థానం సాధించి,రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా కార్తీక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొమ్మ కంటి శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, ఏఏపీసి చైర్మన్ ఎండి. హఫీజా లు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం....

**సిద్దిపేట ప్రజా తీర్పు ప్రతినిధి... ఎర్రోజు విష్ణు చారి...**

మరుమాముల ప్రాథమికోన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు నవంబర్ 3 రోజున., పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు ఏడవ తరగతి వరకు విద్యా బోధన చేసిన గురువులను శాలువా, మెమొంటో, లతో సత్కరించారు, విద్యార్థులు గురువులు ఒకరినొకరు ఆప్యాయతంగా పలకరించుకున్నారు, విద్యార్థులు బాల్యం నాటి చిలిపి చేష్టలను తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు



# నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు...

## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

### హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 04)**



వయస్సు పై బడుతున్న తనకు పెళ్లి చేయట్లేదనే కోపంతో సొంత తండ్రినే నరికి చంపిన కొడుక్కి ప్రిన్సిపల్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కర్ణ కుమార్ యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు నిర్మల్ జిల్లా ఎస్పి డా.జి.జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నిర్మల్ టౌన్ లోని పింజరిగుట్ట కాలనీకి చెందిన అప్పాల గణపతి,(64)కి ఇద్దరు కూతుళ్ళు, ఇద్దరు కొడుకులు, కాగా కూతుళ్ళిద్దరికి పెళ్ళిళ్ళు చేశాడు. పెద్ద కొడుకు అభిలాష్ ఉద్యోగ రీత్యా హైదరాబాద్ లో ఉండగా చిన్న కోడుకు (నేరస్తుడు) అప్పాల అవినాష్ (30) ఏం పని చేయకుండా తల్లి దండ్రుల పై ఆధార పడుతుండేవాడని, కొన్ని రోజులుగా తనకు పెళ్లి చేయమని తన తండ్రి మృతుణ్ణి బెదిరిస్తుండగా, పెద్ద కొడుక్కి పెళ్లి చేసినా తర్వాత పెళ్ళి చేస్తానని అని నచ్చ చెప్పిన వినకుండా తండ్రిపై కక్ష్య పెంచుకున్నాడు. తేది: 13.06.2022 నాడు ఉదయం 11 గం. ల సమయంలో తన తండ్రి తో పెళ్లి గురించి గొడవ పడి కూరగాయల కత్తితో దాడి చేయగా మృతుడు వచ్చి క్రింద పడిపోయాడు. ఈ సంఘటనా చూసి ఆపాడానికి వచ్చిన వారిని బెదిరించి లోపలికి వెళ్ళి కొడవలి తీసుకుని వచ్చి అతి కిరాతకంగా నరికినాడు. మృతుని అల్లుడు బోమెడ రాజు ఫిర్యాదు మేరకు అప్పటి నిర్మల్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి నెరస్తుని రిమాండు కి తరలించి చార్జి షీట్ వెయ్యగా గౌరవ మెజిస్ట్రేట్ నేరస్తుడు అప్పాల అన్వేష్ కి యావజ్జీవ కారాగార శిక్ష తో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించి నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని తెలిపారు. పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన వినోద్ రావు, అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ డల్లు సింగ్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ అంకుశ్ కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి....

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 04)**

ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించా లని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పరిష్కరించాలని, శాఖల వారీగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని, పరిష్కారానికి సంబంధించిన వివరాలను సంబంధిత దరఖాస్తుదారుడికి అందజేయాలన్నారు. అలాగే జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, గన్ని బ్యాగ్స్, టార్ప లీన్, వేయింగ్ మిషన్ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ హాస్టలను నిరంతరం పర్యవేక్షించి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈనెల 6న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్ల నమోదు ప్రక్రియ గడువు ముగుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 04)**

నిర్మల్ జిల్లా కుబీర్ మండలం పార్డి (బి) గ్రామంలో సోమవారం బదిలీపై వెళ్లిన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి గ్రామపంచాయతీ సెక్రటరీ కమల్ సింగ్ ఉద్యోగులకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మోసిన్ అలీ ఆధ్వర్యంలో సన్మానించారు. వారిని శాలువా, పుష్పగుచ్చాలతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి పల్సి గ్రామం పాఠశాలకు గ్రామపంచాయతీ సెక్రటరీ కమల్ సింగ్ బెల్గాం గ్రామానికి బదిలీ కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీపీ తూమ్ లక్ష్మీబాయి రాజేశ్వర్ మాట్లాడుతూ ప్రాథమిక ఉపాధ్యాయురాలు సంధ్యారాణి గత ఏడు సంవత్సరాల నుండి మా గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించి పాఠశాల అభివృద్ధికి కృషి చేశారని విద్యార్థులను ప్రతిరోజు బడికి వచ్చేలా ప్రోత్సహించారని కొనియాడారు, అదేవిధంగా గ్రామపంచాయతీ సెక్రటరీ కమల్ సింగ్ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారని, అందరికీ అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారని అన్నారు. వీరిరువురు తమ వృత్తికి న్యాయం చేసే స్వభావం కలిగిన వారని, కొని యాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుష్పలత రాజేశ్వర్, పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మోసిన్ ఆలి, ప్రస్తుత గ్రామ సెక్రెటరీ భూమేష్,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ దిగంబర్ పటేల్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాజకళ, జ్యోతిర్మయి పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపల్ ఈర్ల రాజేశ్వర్ ఎఫ్ పి ఎస్ డీలర్ గాయ క్వాడ్ సిద్ధార్థ్, పాఠశాల ఉపాధ్యాయులు ఎం.సాయినాథ్, జి.నరేష్, గ్రామస్తులు బ్యారపు సాయినాథ్ పాల్గొన్నారు.





## రైతాంగానికి మద్దతు ధర కల్పించేందుకు సిసిఐ కొనుగోలు కేంద్రాలు

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 04)**

మార్కట్‌లో పత్తి రైతుకు మద్దతు ధర కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సి. సి. ఐ.కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. భైంసా మార్కెట్ యార్డ్ లో సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో నే రైతంగానికి మద్దతు ధరలు పెరిగాయి అన్నారు.. రైతులకు ఇబ్బంది పెట్టవద్దని, అధికారులకు సూచించారు.12 తేమ శాతం ఉంటే క్వింటాలుకు 7521 రూపాయల ధర ఇవ్వడం జరుగుతుందన్నారు.. ప్రైవేట్ మార్కెట్ లో ధర తక్కువ ఉన్న నేపథ్యంలో, రైతులకు ధర రావాలన్న ఉద్దేశ్యం తో సిసిఐ కొనుగోళ్లపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్ మాట్లాడుతూ, రైతుల సమస్య ల ఫరిష్కారం కోసం మార్కెట్ కమిటీ పాలక వర్గం పాటు పడుతుందన్నారు. నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటానని ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు.. కార్యక్రమం లో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, నాయకులు, వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు..



## శ్రీ రాహుల్ గాంధీ గారి పర్యటనను విజయవంతం చేద్దాం.

**మహేశ్వరం నియోజకవర్గం( ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

తెలంగాణలో జరగనున్న కులగణన సర్వేకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు రేపు (5న) రానున్నాను.కావున శ్రీ రాహుల్ గాంధీ గారికి ఘన స్వాగతం పలికేందుకు బేగంపేట విమానాశ్రయానికి తరలి వెళ్దాం. రేపు మధ్యాహ్నం 1గంటలకు పార్టీ శ్రేణులు తుక్కుగూడ KLR గారి కాంగ్రెస్ కార్యాలయానికి చేరుకోవాలి. ఇక్కడ నుంచి బేగంపేట ఎయిర్ పోర్టలి కు భారీ కాన్వాయ్ గా తరలి వెళ్లి మన ప్రియతమ నేతకు స్వాగతం పలుకుదాం.(బోయిన్ పల్లిలోని ఇందిరాగాంధీ ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు కులగణన సదస్సు జరగనుంది.)

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి నేపథ్యంలో కార్గోపై నీలినీడలు



పాలస్తీనాపై ఇజ్రాయిల్ భీకర దాడులు, ఏకపక్ష యుద్ధం నేపథ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఆంక్షల వల్ల సముద్ర రవాణా ఖర్చులు పెరిగాయి. సూయజ్ కెనాల్ మూసివేతతో చుట్టూ తిరిగి రావాల్సి వస్తుండడంతో మన దేశ క్రూడ్ ఆయిల్ దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖర్చు, సమయం పెరుగుతోంది. విశాఖ పోర్టుకు సముద్ర మార్గం ద్వారా గల్ఫ్ దేశాల నుంచి నిత్యం దిగుమతి అయ్యే క్రూడ్ ఆయిల్‌పై ఈ ప్రభావం తీవ్రంగా ఉంది. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) పర్షియన్ దేశాల నుంచి నౌకల (ట్యాంకర్ల)లో క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుని ఇక్కడి పెట్రోల్, ఆయిల్ ఉత్పత్తులు తయారు చేస్తోంది. అందుకుగాను హెచ్‌పిసిఎల్‌కు నేరుగా విశాఖ పోర్టు నుంచి పైప్‌లైన్ కూడా ఉంది. విశాఖ పోర్టుకు గల్ఫ్ దేశాలైన ఇరాన్, ఇరాక్, సౌదీ, ఇతర పర్షియన్ దేశాల నుంచి క్రూడ్ ఆయిల్ దిగుమతి అవుతోంది. పర్షియన్ దేశాల నుంచి సూయజ్ కాలువ మీదుగా క్రూడ్ ఆయిల్‌తో ఒక భారీ నౌక మన దేశానికి వచ్చేందుకు గతంలో 12 రోజులు పట్టేది. ప్రస్తుతం సూయజ్ కాలువపై యుద్ధ వాతావరణ ప్రభావంతో ఈ మార్గంలో ఆంక్షల వల్ల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుండడంతో 24 రోజులు పడుతోంది. 2023 అక్టోబర్ 7 నుంచి పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధానికి దిగింది. కొద్ది నెలల నుంచీ సూయిజ్ కాలువ వైపుగా రవాణాకు ఆటంకాలు తీవ్రమయ్యాయి. చుట్టూ తిరిగి రావాల్సి వస్తుండడంతో క్రూడ్ ఆయిల్ దిగుమతికి లాజిస్టిక్ ఖర్చులు పెరిగిపోతున్నాయంటూ హెచ్‌పిసిఎల్ ప్రతినిధులు ఇటీవల పోర్టు ఉన్నతాధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

**వందల నాటికల్ మైళ్ల దూరం నుంచీ దేశంలోకి**

ఇరాన్, ఇరాక్, సౌదీ నుంచి విశాఖకుగానీ, దేశంలోని వివిధ పోర్టులకుగానీ క్రూడ్ ట్యాంకర్లు (షిప్‌లు) సూయిజ్ కాలువ గుండా దేశీయ సముద్ర జలాల్లోకి వచ్చేవి. కొన్ని నెలలుగా కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గంలో అంటే అరేబియా మహాసముద్రం నుంచి బంగళాఖాతంలోకి ప్రవేశించి దేశీయ సముద్ర జలాల్లోకి షిప్‌లు రావాల్సి వస్తోంది. ఇలా వందల నాటికల్ మైళ్లు చుట్టూ తిరిగి వచ్చే సరికి సరుకు రవాణా ఆలస్యమవుతోంది. ఖర్చు కూడా పెరుగుతోంది. మనదేశం అత్యధికంగా ఇంధన అవసరాల కోసం గల్ఫ్ దేశాలపై ఆధారపడుతోంది. విశాఖ కేంద్రంగా హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) ఇటీవలే ఆరు మిలియన్ టన్నుల సామర్థ్యం నుంచి పది మిలియన్ టన్నులకు విస్తరించింది. స్టోరేజీ కోసం ప్రత్యేక రిఫైనరీ హెచ్‌పిసిఎల్‌లో ఉంది. ఇండియన్ స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వులు దేశంలో రెండు ఉన్నాయి. వాటిలో ఈస్ట్‌కోస్ట్ విశాఖలో, వెస్ట్‌కోస్ట్ బెంగళూరులో ఉన్నాయి. అండర్ గ్రౌండ్ క్రూడ్ స్టోరేజీ వీటిలో ఉంది. ఇక్కడ 1.3 మిలియన్ టన్నుల చొప్పున స్టోర్ చేస్తారు. ఇది దేశీయ అవసరాలకు ఏ మూలకూ చాలదని హెచ్‌పిసిఎల్, పోర్టు అధికారులు చెబుతున్నారు. ఇది కేవలం పది రోజుల్లోనే ఖాళీ అయిపోతుందని, తర్వాత మరలా రావాల్సిందేనని అంటున్నారు. ఈ నేపథ్యంలో గల్ఫ్‌లోనూ యుద్ధ వాతావరణం కొనసాగడంతో కార్గోపై నీలినీడలు అలముకుంటున్నాయి

## యుపిలో జర్నలిస్టులపై దారుణాలు

### వారం రోజుల్లోనే ఒకరి హత్య

### మరో ఇద్దరిపై హింసాత్మక దాడి

### పత్రికా స్వేచ్ఛను కాపాడండి : మీడియా సంస్థలు, ప్రతినిధుల డిమాండ్

లక్నో : ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయి. వారం రోజుల వ్యవధిలో ఇద్దరు జర్నలిస్టులు హత్యకు గురయ్యారు. దీంతో యుపిలో పత్రికా స్వేచ్ఛపై మీడియా సంస్థలు, జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబరు 30వ తేదీ అర్ధరాత్రి ఫతేపూర్ జిల్లాలో ఒక జర్నలిస్టు హత్యకు గురయ్యాడు. అక్టోబరు 27న హమీర్‌పూర్ జిల్లాకు చెందిన ఇద్దరు జర్నలిస్టులను అక్కడి పంచాయితీ చైర్మన్, ఆయన అనుచరగణం బట్టలూడదీసి, బాదారు. జర్నలిస్టు దిలీప్ సైని హత్యకు ఆస్తి తగాదాలే కారణమని పోలీసులు కేసును తప్పుదారి పట్టించే యత్నం చేశారు. సరిళా నగర్ పంచాయితీ చైర్మన్ పవన్ అనురాగి, ఆయన అనుచరులు తమపై హింసాత్మక దాడులకు పాల్పడ్డారని హమీర్‌పూర్‌కి చెందిన ఇద్దరు జర్నలిస్టులు అమిత్ ద్వివేది, శైలేంద్ర కుమార్ మిశ్రా పేర్కొన్నారు. అనురాగి మనుషులు లైట్లు ఆర్పేసి చీకట్లో తమను చావబాదారని, తుపాకీతో బెదిరించి బట్టలూడదీయించారని వారు వాపోయారు.. అవమానకరమైన ఆ సంఘటనలను వీడియో తీశారని, పైగా మూత్రం తాగాలంటూ తమపై ఒత్తిడి తెచ్చారని చెప్పారు. తమ ఫోన్లను లాక్కున్నారని, తమను బందీలుగా వుంచారని జరియా పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. దీనిపై చర్యతీసుకోవాల్సిన పోలీసులు బాధితులనే దోషులుగా చిత్రీకరించేందుకు యత్నించారు. ఆ ఇద్దరు జర్నలిస్టులపై తప్పుడు కేసులు బనాయించారు. ఈ దాడులను యుపి అక్రిడిటేటెడ్ కరస్పాండెంట్స్ కమిటీ (యుపిఎసిసి) ఖండించింది. ఇందుకు బాధ్యులైనవారిపై తక్షణమే చర్య తీసుకోవాలని కమిటీ అధ్యక్షుడు హేమంత్ తివారీ విజ్ఞప్తి చేశారు.






## ఇండోనేషియాలో బద్దలైన అగ్ని పర్వతం

### 10మంది మృతి, పలు ఇళ్లు ధ్వంసం

ఈస్ట్ ఫ్లోర్స్ (ఇండోనేషియా) : తూర్పు ఇండోనేషియాలోని అగ్నిపర్వతం ఆదివారం రాత్రి బద్దలైంది. పెద్దయెత్తున వెదజల్లిన బూడిద, లావా ఆ చుట్టుపక్కల గ్రామాలను కమ్మేసింది. ఈ ప్రకృతి వైపరీత్యానికి 10మంది బలయ్యారు. ఇంకా అనేక మంది గాయపడ్డారు. వందలాది ఇళ్ళు సమాధి అయ్యాయి. కీలకమైన పర్యాటక ప్రాంతం ఫ్లోర్స్ దీవిలోని మౌంట్ లూటొబి లాకి-లాకి జంట అగ్ని పర్వతాలు ఆదివారం అర్ధరాత్రి బాగా పొద్దుపోయాక ఈ ఘటన చోటుచేసుకుంది. రాత్రివేళ అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో జరగడంతో ప్రజలు భయంతో అటు ఇటు పరుగులు తీశారు. దాదాపు 10వేలమందికి పైగా ప్రజలు దీని బారిన పడ్డారని దేశ విపత్తుల నిర్వహణా సంస్థ ప్రతినిధి అబ్దుల్ ముహారి తెలిపారు.

**డేంజర్ జోన్‌ను దాటిన విస్ఫోటనాలు**

ఫ్లోర్స్ దీవిలోని మౌంట్ లెవొటోబి లకిలకిలో విస్ఫోటనాలు ఏర్పడుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అగ్నిపర్వతం గురువారం నుంచి ప్రతిరోజూ దాదాపు 2 వేల మీటర్ల ఎత్తున మందంపాటి బూడిదను వెదజల్లుతున్నట్లు తెలిపారు. ఈ విస్ఫోటనాలు డేంజర్ జోన్‌ను దాటిపోయాయని అధికారులు ప్రకటించారు. అగ్నిపర్వతం మందంపాటి బూడిదను వెదజల్లుతుండటంతో ఆ వేడి బూడిద పడి సమీపంలోని పలు నివాసాలు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తుంది.

**విద్యుత్తు సరఫరాకు అంతరాయం - మెరుపులతో భారీ వర్షం..**

వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ సెంటర్ ప్రతినిధి హాడి విజయ మాట్లాడుతూ %ో%. అగ్నిపర్వతం విస్ఫోటనం చెందడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. తీవ్రమైన మెరుపులతో భారీ వర్షం కురుస్తుండటంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని చెప్పారు. త్వరగా గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలించడానికి చర్యలు తీసుకుంటున్నామని హాడి విజయ వివరించారు.

**డేంజర్ జోన్‌లుగా పలు ప్రాంతాలు**

ఇండోనేషియా అంతటా వరుస అగ్నిపర్వత విస్ఫోటనాలు సంభవిస్తున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాలను డేంజర్ జోన్‌లుగా ప్రకటించామన్నారు. ఈ ఏడాది మేలో హల్మహెరా ద్వీపంలోని ఇబు పర్వతం విస్ఫోటనం చెందడంతో 60 మందికి పైగా మరణించారని, సమీపంలోని ఏడు గ్రామాలను ఖాళీ చేయించామని తెలిపారు.

**7 గ్రామాలను ప్రభావితం చేసిన విస్ఫోటనం**

సోమవారం ఉదయం నాటికి తొమ్మిది మంది మరణించారని, ఈస్ట్ ఫ్లోర్స్ ప్రాంతంలోని స్థానిక అధికారి హెరోనిమస్ లామావురన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ %ో% విస్ఫోటనం ఏడు గ్రామాలను ప్రభావితం చేసిందన్నారు. తాము సోమవారం ఉదయం నుండి నివాసితులను ఇతర గ్రామాలకు తరలించడం ప్రారంభించామని తెలిపారు. అవి బిలం నుండి 13 మైళ్ల దూరంలో ఉన్నాయని చెప్పారు. సోమవారం ఉదయం సమీపంలోని గ్రామాలు దట్టమైన అగ్నిపర్వత బూడిదతో కప్పబడి ఉన్నాయని హెరోనిమస్ వెల్లడించారు. నిర్వాసితుల సంఖ్య, దెబ్బతిన్న భవనాలపై అధికారులు డేటా సేకరిస్తున్నారు.

## పిడుగుపాటుకు 14 మంది మృతి

కంపాలా : ఉగాండాలో పిడుగుపాటుకు 14 మంది మృతి చెందారు. 34 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఉత్తర ఉగాండాలోని లామ్వో జిల్లాలోని పాలబెక్ శరణార్థుల శిబిరంలో ఆదివారం ఈ ఘటన చోటుచేసుకుంది. మృతి చెందిన శరణార్థులు ఎక్కడి నుంచి వచ్చారో గుర్తించలేకపోయామని పోలీసులు తెలిపారు. అయితే ఎక్కువమంది శరణార్థులు దక్షిణ సూడాన్ నుండి వచ్చిన వారే శిబిరంలో నివసిస్తున్నారని తెలిపారు.

ఈ శరణార్థులలో ఎక్కువ మంది 2011లో స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి సూడాన్ అంతర్యుద్ధం నుండి పారిపోయారు. మృతి చెందిన వారిలో ఎక్కువ మంది మైనర్లే. తూర్పు ఆఫ్రికా దేశాల్లో ఇలాంటి ప్రాణాంతక పిడుగులు సర్వసాధారణం.




## మహిళా స్వయం సంఘ సభ్యులు బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలి...

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 04)**

ప్రతి ఒక్క మహిళా స్వయం సంఘ సభ్యులు వివిధ బ్యాంకులు అందించు రుణాలు, బీమా సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బ్యాంకులు అందించు రుణాలు, వివిధ రకాల బీమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సాధికారిక సాధించేందుకై ప్రభుత్వాలు మహిళలకు, స్వయం సంఘాల సభ్యులకు అనేక రకాల రుణాలు, బీమా సదుపాయాలు కల్పిస్తున్నాయని, వీటన్నింటిని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులంతా వీటిపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన వారికి బ్యాంకు రుణాలపై దరఖాస్తు చేసుకున్నప్పుడు పాటించవలసిన సూచనలు, అవసరమైన వివిధ రకాల పత్రాలను గురించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా శ్రీనిధి రీజనల్ మేనేజర్ సరిత, జోనల్ మేనేజర్ రవికుమార్, అన్ని మండలాల ఏపీఎంలు, సీసీలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని

**ఎండపల్లి, నవంబర్ 04( ప్రజా తీర్పు ప్రతినిధి)**

జాతీయస్థాయిలో నిర్వహించే 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ( ఎస్జిఎఫ్) అండర్-17 పోటీ విభాగంలో వాలీబాల్ క్రీడల్లో ఎంపికైన ఎండపల్లి మండల కేంద్రానికి చెందిన సబ్బ గీతిక క్రీడల్లో పాల్గొనేందుకు ఉత్తర ప్రదేశ్ లోని రాయభేరి లో జరుగు జాతీయ వాలీబాల్ క్రీడలకు వెళ్తున్న సందర్భంగా, గీతిక కు క్రీడల్లో మెలకువలు నేర్పించి, ప్రోత్సహించినందుకు గాను సోమవారం జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మారపల్లి కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి లకు విద్యార్థిని తండ్రి సబ్బ సంతోష్ రైల్వే స్టేషన్ లో కృతజ్ఞతలు తెలియజేశారు.

## కెనడాలో ఖలిస్తానీ వాదుల దాడి

ఒట్టావా : కెనడాలోని బ్రాంప్టన్‌లో హిందూ దేవాలయానికి వచ్చిన వారిపై ఖలిస్తాన్ వేర్పాటువాదులు ఆదివారం దాడి చేశారు. దాడికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఖలిస్తానీ జెండాను పట్టుకున్న వ్యక్తులు ఆలయానికి వచ్చిన వారిపై దాడి చేయడం ఆ వీడియోలో కనిపిస్తోంది. ఈ ఘటనను కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఖండించారు. బ్రాంప్టన్‌లోని హిందూ సభ మందిర్ వద్ద చోటు చేసుకున్న ఈ హింసాత్మక ఘటన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. భారత్, కెనడా మధ్య దౌత్య సంబంధాలు క్షీణించిన తరుణంలో ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.

**భారత్ వ్యతిరేక శక్తుల పనే ఇది : హై కమిషన్**

ఆదివారం నాటి దాడి భారత్ వ్యతిరేక శక్తుల పనేననిహై కమిషన్ వ్యాఖ్యానించింది. కెనడాలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా హిందువులకు తగిన భద్రతను కల్పించాలని కెనడా అధికారులను ముందుగానే కోరామని కెనడాలోని భారత హై కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. భారత హై కమిషన్ నిర్వహించే కాన్సులర్ కేంప్ హిందూ ఆలయానికి సమీపంలోనే ఉందని ఆ ప్రకటన పేర్కొంది.

## ప్రొఫెసర్ రోమిలా థాపర్‌కు పిజి అవార్డు ప్రదానం

తిరువనంతపురం : నాలుగవ పిజి నేషనల్ అవార్డును ప్రముఖ చరిత్రకారులు, రచయిత ప్రొఫెసర్ రోమిలా థాపర్‌కు సోమవారం ప్రదానం చేశారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేతులు మీదుగా ఆమె ఈ అవార్డును అందుకున్నారు. రచనా రంగంలోనూ లేదా సామాజిక కార్యక్రమాల్లో సేవలు అందించిన వారికి తిరువనంతపురంలోని పిజి సాంస్కృతిక కేంద్రం ఈ అవార్డును అందజేస్తోంది. ఈ అవార్డుతో పాటు రూ. 3 లక్షల నగదు కూడా అందజేస్తారు. ఇప్పటి వరకూ ఈ అవార్డును ప్రశాంత్ భూషణ్, ఎన్ రామ్, అరుంధతి రారు అందుకున్నారు.



## మహిళల చాంపియన్స్ ట్రోఫీకి వేళాయే.. తొలి సీజన్ షెడ్యూల్ వచ్చేసింది



ప్రపంచ క్రికెట్‌లో కొత్త చరిత్రకు అంతర్జాతీయ క్రికెట్ మండలి నాంది పలికింది. ఇప్పటికే పురుషుల క్రికెటర్లతో సమానంగా మహిళలకు వరల్డ్ కప్ ప్రైజ్ మనీ ప్రకటించిన ఐసీసీ మరో కీలక నిర్ణయంతో ముందుకొచ్చింది. మహిళల చాంపియన్స్ ట్రోఫీ నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తోంది. అంతేకాదండోయ్.. తొలి సీజన్ షెడ్యూల్ కూడా విడుదల చేసింది. టీ20 ఫార్మాట్‌లో జరుగబోయే ఈ మెగా టోర్నీలో ఆరు జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. మహిళల చాంపియన్స్ ట్రోఫీ 2027లో శ్రీలంక వేదికగా జరుగనుంది. జూన్ – జూలై నెలల మధ్య ఈ టోర్నీ అభిమానులను అలరించనుంది. ఐసీసీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఈ టోర్నీలో ఆరు జట్లు ఢీ కొననున్నాయి. వాటి మధ్య 16 మ్యాచ్‌లు నిర్వహిస్తామని ఐసీసీ తెలిపింది.



## టెస్టు కెప్టెన్‌గా పంత్.. రోహిత్‌కు సరైన వారసుడు అతడే..!

సొంతగడ్డపై తిరుగులేని భారత జట్టుకు మొట్టమొదటిసారి ఊహించని ఝలక్ ఇచ్చింది న్యూజిలాండ్. ఆల్‌రౌండ్ షోతో రోహిత్ శర్మ బృందాన్ని వైట్‌వాష్ చేసి క్లీన్ స్వీప్‌తో టామ్ లాథమ్ జట్టు చరిత్ర సృష్టించింది. దాంతో, స్వదేశంలో బోణీ కొట్టకుండానే టెస్టు సిరీస్ సమర్పించుకున్న తొలి కెప్టెన్‌గా రోహిత్ చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. హిట్‌మ్యాన్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించి .. వికెట్ కీపర్ రిషభ్ పంత్ ను నాయకుడిగా ఎన్నుకోవాలని అన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో పెద్దగా క్లిక్ కాని రోహిత్ శర్మ న్యూజిలాండ్‌పై కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలమయ్యాడు. ఇదే విషయాన్ని అతడు స్వయంగా అంగీకరించాడు కూడా. అందుకని సీనియర్లను తప్పించి రంజీల్లో చెలరేగుతున్న కుర్రాళ్లతో జట్టును నింపేయాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల మాటలతో ఏకీభవిస్తున్న కైఫ్ పంత్‌ను భావి కెప్టెన్‌గా అభివర్ణించాడు.

# తొలి వన్డేలో ఆసీస్ గెలుపు కమిన్స్ ఆల్‌రౌండ్ షో



సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. మెల్‌బోర్న్ వేదికగా ఉత్కంఠగా జరిగిన మొదటి వన్డేలో ఆసీస్ 2 వికెట్ల తేడాతో గెలిచింది. కెప్టెన్ కమిన్స్ బంతి (2/39)తో పాటు బ్యాట్ (32 నాటౌట్)తోనూ రాణించి కంగారూల విజయంలో కీలకపాత్ర పోషించాడు. మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్‌ను స్టార్క్ (3/33), కమిన్స్, జంపా (2/64) కట్టడి చేయడంతో ఆ జట్టు 46.4 ఓవర్లలో 203 పరుగులకు ఆలౌట్ అయింది. కొత్త కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (44) ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో స్టీవ్ స్మిత్ (44), జోష్ ఇంగ్లిస్ (49) రాణించడంతో ఆసీస్ ఒక దశలో 138/3తో పటిష్ఠంగానే ఉంది. కానీ హరీస్ రౌఫ్ (3/67) మిడిలార్డర్‌ను దెబ్బకొట్టడంతో కష్టాల్లో పడింది. అయితే కమిన్స్ పాక్ బౌలర్లకు ఎదురునిలిచి ఆసీస్‌ను గెలిపించాడు.


# టెస్టు కెప్టెన్‌గా పంత్.. రోహిత్‌కు సరైన వారసుడు అతడే..!





సొంతగడ్డపై తిరుగులేని భారత జట్టుకు మొట్టమొదటిసారి ఊహించని ఝలక్ ఇచ్చింది న్యూజిలాండ్. ఆల్‌రౌండ్ షోతో రోహిత్ శర్మ బృందాన్ని వైట్‌వాష్ చేసి క్లీన్ స్వీప్‌తో టామ్ లాథమ్ జట్టు చరిత్ర సృష్టించింది. దాంతో, స్వదేశంలో బోణీ కొట్టకుండానే టెస్టు సిరీస్ సమర్పించుకున్న తొలి కెప్టెన్‌గా రోహిత్ చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. హిట్‌మ్యాన్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించి .. వికెట్ కీపర్ రిషభ్ పంత్ ను నాయకుడిగా ఎన్నుకోవాలని అన్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో పెద్దగా క్లిక్ కాని రోహిత్ శర్మ న్యూజిలాండ్‌పై కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలమయ్యాడు. ఇదే విషయాన్ని అతడు స్వయంగా అంగీకరించాడు కూడా. అందుకని సీనియర్లను తప్పించి రంజీల్లో చెలరేగుతున్న కుర్రాళ్లతో జట్టును నింపేయాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. వాళ్ల మాటలతో ఏకీభవిస్తున్న కైఫ్ పంత్‌ను భావి కెప్టెన్‌గా అభివర్ణించాడు.


## మైదానంలో విషాదం.. పిడుగుపాటుకు ఫుట్‌బాలర్ దుర్మరణం



మైదానంలో మాటలకందని విషాదం. అప్పటిదాకా హుషారుగా సహచరులతో కలిసి ఫుట్‌బాల్ ఆడిన అతడు అనుకోకుండా మృత్యువు ఒడి చేరాడు. పిడుగుపాటు కు ఉన్నచోటనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ హృదయవిదారక సంఘటన పెరూ దేశంలో జరిగింది. 39 ఏండ్ల ఫుట్బాలర్ జోస్ హుగో ఈ ప్రమాదంలో చనిపోయాడని, తీవ్రంగా గాయపడిన గోల్‌కీపర్ జాన్ చొక్కా లలక్టా పరిస్థితి విషమంగా ఉందని సోమవారం పెరూ ఫుట్‌బాల్ సంఘం వెల్లడించింది. పెరూలోని చిల్కా నగరంలో సోమవారం స్థానిక జట్లు అయిన జువెంటుడ్ బెల్లావిస్తా, ఫామిలియా చొక్కాల మధ్య ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. ఆ సమయంలో అనుకోకుండా వాతావరణం మేఘావృతమై ఉరుములు, మెరుపులు దడపుట్టించాయి. అందరూ అప్రమత్తం అవుతుండగానే పెద్ద శబ్దంతో మైదానంలో పిడుగు పడింది.

## పుణెరి పల్టాన్ జోరు గుజరాత్‌పై ఘన విజయం

ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్ పుణెరి పల్టాన్ గెలుపు జోరు కొనసాగుతున్నది. సోమవారం గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో పుణెరి 49–30 తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. పుణెరి జట్టులో ఆకాశ్ షిండే(11 పాయింట్లు) సూపర్–10తో మెరువగా, పంకజ్ మోహిత్(8), మోహిత్ గోయత్(5), అమన్(5), గౌరవ్ ఖత్రి(5) ఆకట్టుకున్నారు. గుజరాత్ జట్టులో గుమన్‌సింగ్(13) ఒంటరిపోరాటం గెలిపించలేకపోయింది. ఇప్పటి వరకు పుణెరి ఆడిన 7 మ్యాచ్‌ల్లో ఐదింటిలో గెలువగా, గుజరాత్ ఐదింటిలో నాల్గో ఓటమి ఎదుర్కొంది.

## వెకేషన్‌లో వితిక షేరు.. అమ్మడి ఫోటోలు అదిరిపోయాయిగా..

హీరోయిన్ గా కెరీర్ ప్రారంభించి ఆతర్వాత క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేశారు నటి వితిక షేరు. ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాతో వితిక హీరోయిన్ గా నటించి మెప్పించింది. ఈ సినిమా అంతగా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత ఝుమ్మంది నాదం సినిమాలో వితిక షేరు హీరో ఫ్రెండ్ గా కనిపించింది. అలాగే మరి కొన్ని సినిమాల్లోనూ సైడ్ రోల్స్ లో నటించి మెప్పించింది వితిక షేరు. ఇక నటుడు వరుణ్ సందేశ్ ను పెళ్లి చేసుకొని ఫ్యామిలీ లైఫ్ ను ఎంజాయ్ చేస్తుంది వితిక. వరుణ్ సందేశ్ ను పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాలకు దూరం అయ్యింది వితిక. కాగా భర్తతో కలిసి బిగ్ బాస్ లో పాల్గొంది ఈ అమ్మడు.బిగ్ బాస్ సీజన్ 3లో పాల్గొంది.





## బడా స్టార్స్ పై తాప్సీ మరో పంచ్..!


తెలుగులో ఝుమ్మందినాదం సినిమాతో పరిచయమై ఇక్కడ కొన్ని సినిమాలు చేసి వర్క్ అవుట్ అవ్వట్లేదని బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది తాప్సీ పన్ను తెలుగులో ఝుమ్మందినాదం సినిమాతో

పరిచయమై ఇక్కడ కొన్ని సినిమాలు చేసి వర్క్ అవుట్ అవ్వట్లేదని బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది తాప్సీ పన్ను. బాలీవుడ్ లో ఇంపాక్ట్ ఉన్న సినిమాలు చేస్తూ సత్తా చాటింది. తను చేస్తున్న సినిమాలే కాదు బాలీవుడ్ కి వెళ్లాక తాప్సీ చేస్తున్న కామెంట్స్ కూడా బోల్డ్ గా ఉన్నాయి. బాలీవుడ్ స్టార్స్ పై కంగనా తర్వాత ఆ రేంజ్ లో టార్గెట్ చేస్తూ కామెంట్ చేసే తాప్సీ లేటెస్ట్ గా మరోసారి వారిపై పంచ్ వేసింది. బడా స్టార్స్ సినిమాల్లో కథానాయిక ఎంపిక వారి ఇష్టమే అని అన్నది తాప్సీ.



## ఏదైనా నేను దిగనంత వరకే అనేలా.. స్పీడ్ పెంచిన బాలయ్య..!

ఏదైనా నేను దిగనంత వరకే.. ఒన్స్ ఐ స్టెప్ ఇన్.. హిస్టరీ రిపీట్స్ అంటున్నారు బాలయ్య. ఆ మధ్య రాజకీయాల కోసమని కాస్త బ్రేక్ తీసుకున్న నటసింహం.. ఇప్పుడు మళ్లీ జోరు పెంచేసారు. ఆ మూడు నెలల బాకీ కూడా కలిపి తీర్చేస్తున్నారు. స్పీడ్ పెంచేసి.. తనతో పాటు దర్శక నిర్మాతలను కూడా పరుగులు పెట్టిస్తున్నారు. మళ్లీ స్పీడ్ పెంచేసారు బాలయ్య. ఓ వైపు బాబీ సినిమా సెట్స్‌పై ఉండగానే.. ఏదైనా నేను దిగనంత వరకే.. ఒన్స్ ఐ స్టెప్ ఇన్.. హిస్టరీ రిపీట్స్ అంటున్నారు బాలయ్య. ఆ మధ్య రాజకీయాల కోసమని కాస్త బ్రేక్ తీసుకున్న నటసింహం.. ఇప్పుడు మళ్లీ జోరు పెంచేసారు. ఆ మూడు నెలల బాకీ కూడా కలిపి తీర్చేస్తున్నారు. స్పీడ్ పెంచేసి.. తనతో పాటు దర్శక నిర్మాతలను కూడా పరుగులు పెట్టిస్తున్నారు. మళ్లీ స్పీడ్ పెంచేసారు బాలయ్య. ఓ వైపు బాబీ సినిమా సెట్స్‌పై ఉండగానే.. అఖండ 2ను కూడా ఈ మధ్యే మొదలు పెట్టారు నటసింహం. ఈ రెండింటితో పాటు అన్‌స్టాపబుల్ కూడా నాన్ స్టాప్‌గా జరుగుతుంది.




## మహా శివరాత్రికి వస్తున్న నితిన్ 'తమ్ముడు'

హిట్లు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు టాలీవుడ్ హీరో నితిన్. ఇప్పటికే భీష్మ లాంటి హిట్టు అందించిన దర్శకుడు వెంకీ కుడుములతో రాబిన్ హూడ్ సినిమా చేస్తున్న నితిన్ వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్‌తో కలిసి 'తమ్ముడు' సినిమా చేస్తున్నాడు. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు–శిరీష్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ సగానికి పైగా కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది.


Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020